దేవిబాయి సూపర్ స్పెషాలిటీ దవాఖానలో అరుదైన ఆపరేషన్

సురేశ్‌కు శస్త్రచికిత్స చేస్తున్న వైద్యులు

నిర్మల్ చైన్‌గేట్, జూన్ 27 : నిర్మల్ జిల్లా కేంద్రంలోని దేవిబాయి క్రిటికల్ కేర్ సూపర్ స్పెషాలిటీ వైద్యులు అరుదైన ఆపరేషన్ చేశారు. తలలో విరిగిన ఎముకలను సరిచేసి, ఓ వ్యక్తి ప్రాణాలు కాపాడారు. వివరాల్లోకి వెళితే.. నిర్మల్ జిల్లాలోని పొన్కల్ గ్రామానికి చెందిన సురేశ్.. బైక్ అదుపుతప్పి చెట్టుకు ఢీకట్టడంతో తలకు తీవ్ర గాయాలయ్యాయి. లోపల ఎముకలు విరిగిపోయాయి. స్థానికులు 108 వాహనంలో నిర్మల్ ప్రభుత్వ దవాఖానకు తీసుకెళ్లారు. పరిస్థితి విషమంగా ఉండడంతో బంధువులు నిర్మల్‌లోని దేవిబాయి క్రిటికల్ కేర్ సూపర్‌స్పెషాలిటీకి తీసుకువచ్చారు. వైద్య బృందం డాక్టర్ అవినాష్, ఓఎంఎఫ్ సర్జన్ డాక్టర్ అన్వేష్, స్పందించి, మూడు గంటల పాటు ఆపరేషన్ చేసి, తలలో విరిగిన ఎముకలను సరిచేశారు. ప్రస్తుతం రోగి ఆరోగ్యంగా ఉన్నాడని, ప్రాణాపాయ స్థితి నుంచి పూర్తిగా కోలుకున్నాడని దవాఖాన మేనేజింగ్ డైరెక్టర్ అవినాష్ తెలిపారు. సకాలంలో అత్యవసర చికిత్స చేయడంతో పాటు, తక్కువ ఖర్చులో ఆపరేషన్ చేసినందుకు దవాఖాన సిబ్బందికి రోగి బంధువులు ధన్యవాదాలు తెలిపారు.

ఎమ్మెల్యేను కలిసిన బాసర ఆలయ ఈవో

బాసర, జూన్ 27 : ముథోల్ ఎమ్మెల్యే రామరావుపటేల్‌ను గురువారం బాసర శ్రీ జ్ఞాన సరస్వతీ అమ్మవారి ఆలయ ఈవో విజయరామారావు మర్యాదపూర్వకంగా కలిశారు. దేవస్థానం మాస్టర్‌ప్లాన్, అభివృద్ధి పనులపై చర్చించారు. ఈ మేరకు ఎమ్మెల్యే సానుకూలంగా స్పందించి, కేంద్ర ప్రభుత్వ ప్రసాద్ స్కీంను తప్పకుండా ఆలయానికి వర్తింపజేసేలా కృషిచేస్తానని తెలిపారు. అలాగే దాతల సహకారంతో నిర్మాణ పనులకు రాష్ట్ర ప్రభుత్వం నుంచి అనుమతులు మంజూరు చేయిస్తానని హామీ ఇచ్చినట్లు తెలిపారు. కార్యక్రమంలో ఆలయ స్థానాచార్యులు ప్రవీణ్‌పాఠక్ ఉన్నారు.

ఒకరికి 20 ఏండ్ల జైలు

ఎదులాపురం, జూన్ 27 : మైనర్ బాలుడిపై అత్యాచారం కేసులో నేరస్తుడికి 20 ఏండ్ల జైలు శిక్ష, రూ.10 వేలు జరిమానా విధిస్తూ అదనపు జిల్లా న్యాయమూర్తి, ఫోక్సోకోర్టు ఇన్‌చార్జి డాక్టర్ పీ శివరాం ప్రసాద్ తీర్పువెలువరిచినట్లు జిల్లా కోర్టు లైజన్ అధికారి జీ పండరి తెలిపారు. ఈ మేరకు కేసు వివరాలను ఆయన వెల్లడించారు. నేరడిగొండ మండలంలోని ఓ గ్రామంలో 2021, జూన్ 2వ తేదీన 8 ఏండ్ల బాలుడు తన అక్కతో ఇంట్లో పనిచేస్తుకుంటున్నాడు. ఈ క్రమంలో సమీప బంధువైన శివరాత్రి మహేశ్(30) బాలుడిని కిరాణషాపునకు వెళ్లొద్దామని చెప్పి తన ఇంటికి తీసుకెళ్లాడు. లైంగికంగా దాడిచేశాడు. తల్లిదండ్రులు బాలుడి కోసం వెతుకగా, మహేశ్ పారిపోయాడు. బాలుడి తల్లి ఫిర్యాదుమేరకు అప్పటి ఎస్ఐ సుమాన్ భరత్.. వివిధ సెక్షన్‌లతో పాటు ఫోక్సో చట్టం కింద కేసు నమోదుచేశారు. డీఎస్పీ ఎన్ ఉదయ్ రెడ్డి విచారణ జరిపి, సాక్షాలను సేకరించి చార్జిషీట్ దాఖలు చేశారు. ప్రత్యేక పీపీ ఎం రమణారెడ్డి, 11 మంది సాక్షులను విచారించి, గురువారం తీర్పు వెల్లడించారు. ఈ కేసులో బాధితుడికి రూ.5 లక్షల నష్టపరిహారం అందించాలని న్యాయసేవాధికార సంస్థకు సూచించారు.

ఇద్దరికి జరిమానా..

బైక్‌తో మహిళను ఢీ కొట్టిన కేసులో న్యూహౌసింగ్ బోర్డుకు చెందిన రాపాని పోశెట్టికి రూ.1500, లండసాంగ్వికు చెందిన మోరె నరేశ్‌కు రూ.2వేల జరిమానా విధిస్తూ పీసీఆర్ కోర్టు న్యాయమూర్తి టీ దుర్గారాణి తీర్పు వెల్లడించినట్లు లైజన్ ఆఫీసర్ ఎం గంగాసింగ్ తెలిపారు. 2017, ఫ్రిబవరి 11న ఆదిలాబాద్ పట్టణంలోని రాంనగర్‌కు చెందిన అయిండ్ల వెంకన్న భార్య శ్రీదేవితో కలిసి దస్నాపూర్‌లోని ఫంక్షన్‌హాల్‌లో శుభకార్యానికి వచ్చి, రాత్రి 11 గంటలకు ఇంటికి నడుచుకుంటూ వెళ్తున్నారు. ఈ క్రమంలో పోశెట్టి, నరేశ్ అజాగ్రత్తగా బైక్ నడుపుతూ శ్రీదేవిని ఢీ కొట్టారు. దీంతో ఆమెకు గాయాలయ్యాయి. రిమ్స్‌లో చికిత్స పొందారు. అనంతరం మావల పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ఈ మేరకు బైక్ నడిపిన పోశెట్టికి, లైసెన్స్‌లేని వ్యక్తికిబైక్ ఇచ్చిన యజమాని నరేశ్‌పై కేసు నమోదు చేశారు. చార్జిషీట్ దాఖలు చేయగా, 9 మంది సాక్షులను పీపీ ఎం నవీన్‌కుమార్ విచారించారు. కేసు రుజువవడంతో జరిమానా విధించారు.

ఒకరికి ఏడాది జైలు..

ఇచ్చోడ, జూన్ 27 : రోడ్డు ప్రమాదం కేసులో చైహాన్ శ్రీనివాస్‌కు ఏడాది జైలు శిక్ష విధిస్తూ కోర్టు తీర్పునిచ్చింది. వివరాల్లోకి వెళ్తే.. 2019, సెప్టెంబర్30న శ్రీనివాస్ అజాగ్రత్తగా ఆటో నడపడం వల్ల అడేగామ గ్రామానికి చెందిన నల్లతీగల కొండన్న మృతిచెందాడు. ఈ మేరకు పోలీసులు సెక్షన్ 304–ఏ ఐపీసీ, సెక్షన్ 181 మోటర్ వెహికల్ యాక్ట్, ఆటోను నడిపిన వ్యక్తికి లైసెన్స్ లేనందున ఆటో ఓనర్ మడావి సీతారాంపై సెక్షన్ 108 మోటర్ వెహికల్ ఆక్ట్ కిం కేసు నమోదైంది. ఇచ్చోడ పోలీసులు బోథ్ కోర్టులో చార్జిషీట్ దాఖలు చేవారు. బోథ్ కోర్టు ప్రథమ శ్రేణి న్యాయమూర్తి బీ హుస్సేన్ సాక్ష్యాధారాలు పరిశీలించి, రుజువు కావడంతో చౌహాన్ శ్రీనివాస్‌కు ఏడాది జైలు శిక్షతో పాటు, రూ.2 వేల జరిమానా, లైసెన్స్ లేని వారికి ఆటో ఇచ్చినందుకు ఓనర్ మడావి సీతారాంకు మూడు నెలల జైలు శిక్ష, రూ.వెయ్యి జరిమానా విధించారు. నేరం రుజువు చేయడంలో పబ్లిక్ ప్రాసిక్యూటర్ హెచ్ శ్రీధర్, లైసెన్స్ ఆఫీసర్ గౌతం ముఖ్యపాత్ర పోషించారు.

దొంగతనం కేసులో ముగ్గురికి జైలు..

భైంసా, జూన్, 27 : ఎనిమిది దొంగతనాల కేసుల్లో నిందితులుగా ఉన్న పట్టణానికి చెందిన సోన్‌కాంబ్లే విజయ్, దగ్దే వికాస్, సద్దాం హుస్సేన్‌కు కఠినకారాగార శిక్ష విధిస్తూ భైంసా కోర్టు న్యాయమూర్తి డీ దేవేంద్రబాబు గురువారం తీర్పునిచ్చారు. లైసన్ అధికారి ఫిర్దోస్ సాక్షులను ప్రవేశపెట్టారు. ఈ మేరకు నేరాలు రుజువుకావడంతో తీర్పు వెల్లడించారు.

కళాశాలకు తోడ్పాటునందిస్తాం

కుంటాల, జూన్, 27: మండల కేంద్రంలో మంజూరైన ప్రభుత్వ జూనియర్ కళాశాలకు గ్రామం తరపున సహాయసహకారాలు అందిస్తామని గ్రామస్తులు తెలిపారు. తాత్కాలిక సిబ్బందితో త్వరలో తరగుతులు ప్రారంభిస్తామని పేర్కొన్నారు. ఈ సందర్భంగా సేవాభావంతో తాత్కాలికంగా పాఠాలు బోధించేందుకు ముందుకొచ్చిన అర్హత గల అభ్యర్థులను కమిటీ, ప్రిన్సిపాల్ అభినందించారు. కళాశాలలో గురువారం గ్రామస్తులు సమావేశంలో కళాశాల నిర్వహణకు కావాల్సిన ఏర్పాట్ల గురించి చర్చించారు. సీడీసీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అనంతరం ముథోల్ ఎమ్మెల్యే రామారావు పటేల్‌ను కలిసి, కళాశాలకు బోధన సిబ్బంది, హాస్టల్ సౌకర్యాలు కలిపంచాలని వినతి పత్రం అందజేశారు. ఎంపీపీ గజ్జారాం, ఇన్‌చార్జి ప్రిన్సిపాల్ తుకారాం, జీవీ రమణారావు, జుట్టు లక్ష్మణ్, డీ వెంకటేశ్, పడకంటి దత్తు, జూనియర్ లెక్చరర్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు కార్గాం వినోద్, సీపీఎస్ జిల్లా అధ్యక్షుడు కృష్ణారావు, లెక్చరర్ భోజారాం, గ్రామస్తులు పాల్గొన్నారు.

ఫీజులు నియంత్రించాలి

ఎదులాపురం, జూన్ 27 : ప్రైవేటు, కార్పొరేట్ పాఠశాలల్లో ఫీజులు నియంత్రించాలని పీడీఎస్‌యూ జిల్లా రాష్ట్ర కమిటీ సభ్యుడు ఎస్ వెంకటేశ్ డిమాండ్ చేశారు. పట్టణంలోని కుమ్రం భీం భవనంలో గురువారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఫీజు నియంత్రణ చట్టం తీసుకురావాలన్నారు. జిల్లాలో గుర్తింపు లేని పాఠశాలలపై చర్యలు తీసుకొని సీజ్ చేయాలని కోరారు. ఈ సమావేశంలో జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఎర్రజీ హరీశ్, మడాది గణేశ్, జిల్లా సహాయ కార్యదర్శి కనక దత్తాత్రి, పీవైఎల్ జిల్లా నాయకుడు మోస్రం మారుతి తదితరు ఉన్నారు.

అనాథ బాలికకు అండగా

ఉట్నూర్, జూన్ 27 : అనాథ బాలికైన నాగమణికి అమ్మ ట్రస్ట్ అండగా నిలిచింది. రెండేళ్లుగా చదువుకు దూరంగా ఉంటూ పలువురి ఇండ్లలో పనిమనిషిగా చేస్తూ తమ్ముడిని పెంచుతున్నది. ఈ విషయం తెలుసుకున్న అమ్మ ట్రస్ట్ నిర్వాహకులు బాలికను రాంజీగోండ్‌నగర్‌లోని తన ఇంట్లో కలిశారు. ఈ సందర్భంగా ఆ బాలిక చదువుకుటానని, సాయం చేయాలని అడుగగా, పుస్తకాలు, నిత్యవసర సామాగ్రి కొనిచ్చారు. స్థానిక కేజీబీజీలో చేర్పించారు. సభ్యులు బొడ్డు కిరణ్, పెందూర్ ప్రభాకర్, నారాయణ, భూమేశ్, కేజీబీజీ పాఠశాల ఎస్‌వో, సిబ్బంది ఉన్నారు.

అపద్బాంధవుడిగా నిలిచిన కేసీఆర్

- బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్
- బోథ్, ఇచ్చోడలో కల్యాణలక్ష్మి చెక్కుల పంపిణీ

బోథ్, జూన్ 27 : తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ అందరికీ అపద్బాంధవుడిగా నిలిచారని బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ అన్నారు. బోథ్‌లోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో గురువారం లబ్ధిదారులకు కల్యాణ లక్ష్మి చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. పదేళ్ల కేసీఆర్ పాలనలో ప్రజలు ఎప్పుడూ ఇబ్బందులకు గురికాలేదన్నారు. ఆరు నెలల కాంగ్రెస్ పాలన పూర్తిగా విఫలమైందని ఆరోపించారు. నియోజకవర్గ కేంద్రంలోని ప్రభుత్వ కార్యాలయాలకు నూతన భవనాలు మంజూరు చేయిస్తానన్నారు. జడ్పీటీసీ ఆర్ సంధ్యారాణి, కో–ఆప్షన్ సభ్యులు తాహెర్ బీన్ సలాం, సురేందర్ యాదవ్, మల్లెపూల సుభాష్, తహసీల్దార్ సుభాష్ చందర్ పాల్గొన్నారు.

కైలాష్ టెక్డీ రోడ్డును పూర్తి చేయించాలి..

మండలంలోని కైలాష్ టెక్డీ ఆలయానికి మంజూరైన రోడ్డు పనులు పూర్తి చేయించాలని జడ్పీటీసీ ఆర్ సంధ్యారాణి, ఆత్మ చైర్మన్ మల్లెపూల సుభాష్, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ సోలంకి రుక్మాన్ సింగ్, చిల్కూరి నరేందర్ ఎమ్మెల్యేకు వినతి పత్రం అందజేశారు. బోథ్‌లో వివిధ పోటీ పరీక్షలకు సిద్ధమవుతున్న నిరుద్యోగులు, విద్యార్థుల కోసం గ్రంథాలయాన్ని ఏర్పాటు చేయాలని ఏఐఎస్ఎఫ్ అధ్యక్షుడు మున్సిఫ్ విన్నవించారు.

సోనాల బైపాస్ రోడ్డు పరిశీలన..

ఇటీవల కురిసిన భారీ వర్షాలకు కోతకు గురైన సోనాల బైపాస్ రోడ్డును ఎమ్మెల్యే అనిల్ జాదవ్ పరిశీలించారు. రోడ్డు భవనాల

బోథ్ : చెక్కులు అందజేస్తున్న ఎమ్మెల్యే అనిల్ జాదవ్

శాఖ అధికారులతో ఫోన్‌లో మాట్లాడారు. అవసరమైన మరమ్మతులు చేపట్టాలని సూచించారు. కొత్త రోడ్డు కోసం ప్రతిపాదనలు సిద్ధం చేసి, అందించాలన్నారు.

ఇచ్చోడలో..

ఇచ్చోడ, జూన్ 27 : ఒచ్చోడ తహసీల్ కార్యాలయంలో ఇచ్చోడ మండలానికి చెందిన 32, సిరికొండ మండలానికి చెందిన 10 మంది లబ్ధిదారులకు ఎమ్మెల్యే జాదవ్ అనిల్ కల్యాణలక్ష్మి చెక్కులను పంపిణీ చేశారు. గతంలో కేసీఆర్ సంక్షేమాన్ని పేదింటి వరకు అందజేశారన్నారు. ఈ కార్యక్రమంలో ఇచ్చోడ, సిరికొండ తహసీల్దార్ తుకారం, విజయ్‌కుమార్, లబ్ధిదారులు పాల్గొన్నారు.

వర్షం.. హర్షం

తలమడుగులో కురుస్తున్న వర్షం

ఎదులాపురం, జూన్ 27 : ఆదిలాబాద్ జిల్లాలో గురువారం మధ్యాహ్నం భారీ వర్షం కురిసింది. పట్టణంతోపాటు, చుట్టుపక్కల ప్రాంతాల్లో మోస్తరుగా పడింది. మధ్యాహ్నం వాతావరణం ఒక్కసారిగా చల్లబడి, ఈదురు గాలులతో కూడిన వర్షం కురిసింది. తొలకరి పలకరించిన తర్వాత వర్షాలు లేక తీవ్ర ఉక్క పోతతో ఇబ్బందులు పడుతున్న ప్రజలకు ఉపశమనం లభించింది. మరోవైపు పంటలకు పంటకు ప్రాణం పోసినట్లైంది.

తలమడుగు, జూన్ 27 : మండలంలో కురిసిన వర్షానికి రైతులు ఆనందం వ్యక్తం చేశారు. రానున్న మూడు రోజులపాటు తేలికపాటి, పలు చోట్ల మోస్తరు వర్షాలు కురిసే సూచనలు ఉన్నట్లు వాతావరణ శాఖ పేర్కొన్నది. ఇటీవల విత్తిన గింజలు మొలకెత్తగా, తేమశాతం కోల్పోయి వాడిపోయే స్థితిలోకి రావడంతో రైతులు ఆవేదన చెందారు. తలమడుగు మండలంతోపాటు తాంసి, భీంపూర్ మండలాల్లో కురిసిన వర్షానికి రైతులు సంబురపడుతున్నారు.

తాంసి, జూన్ 27 : మండలంలోని పొన్నారి, హస్నాపూర్, కప్పర్ల, జామిడి, వడ్డాడితోపాటు ఆయా గ్రామాల్లో మధ్యాహ్నం గంటపాటు వర్షం కురిసింది. రైతులు పంట పొలాల్లో కొంత మేర ఇబ్బందులు ఎదుర్కొన్నా, సంతోషం వ్యక్తం చేశారు. లోతట్టు ప్రాంతాల్లోని పంట పొలాల్లో నీరు చేరింది.

నిర్మల్ జిల్లాలో 14.9 వర్షం..

నిర్మల్ అర్బన్, జూన్ 27 : నిర్మల్ జిల్లాలో గడిచిన 24 గంటల్లో సగటున 14.9 మిల్లీ మీటర్ల వర్షపాతం నమోదైనట్లు వాతావరణ శాఖ అధికారులు తెలిపారు. జిల్లాలో గరిష్టంగా పెంబిలో 87.8 మిల్లీ మీటర్లు, అత్యల్పంగా బాసరలో 1.6 మిల్లీ మీటర్లు.., కుబీర్‌లో 4.8, తానూర్ 28.2, ముథోల్‌లో

తాంసి : హస్నాపూర్ శివారులోని పంటపొలాల్లో నిలిచిన వర్షపు నీరు

9.0, భైంసాలో 2.6, కుంటాలలో 7.8, నర్సాపూర్ (జీ)లో 10.6, లోకేశ్వరంలో 2.2, దిలావర్‌పూర్‌లో 8.8, సారంగపూర్‌లో 7.4, నిర్మల్‌లో 13.6, నిర్మల్ రూరల్‌లో 10.4, సోన్‌లో 15.6, లక్ష్మణచాందలో 13.6, మామడలో 12.2, ఖానాపూర్‌లో 19.2, కడెంలో 26.2, దస్తూరాబాద్‌లో 2.0 వర్షపాతం నమోదైనట్లు వివరించారు.

ముగ్గురు చైన్‌స్నాచర్ల అరెస్ట్

- వివరాలు వెల్లడించిన ఆదిలాబాద్ డీఎస్పీ ఎల్ జీవన్‌రెడ్డి

ఎదులాపురం, జూన్ 27 : తాంసి, బేల పోలీస్ స్టేషన్ల పరిధిలో చైన్ స్నాచింగ్‌లకు పాల్పడిన ముగ్గురు దొంగలు, ఒక బాల నేరస్తుడిని అరెస్టు చేసినట్లు డీఎస్పీ ఎల్ జీవన్ రెడ్డి తెలిపారు. ఆదిలాబాద్ రూరల్ పోలీస్ స్టేషన్‌లో గురువారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వివరాలను వెల్లడించారు. జల్సాలకు అలవాటుపడిన గుడిహత్నూర్ మండలం మన్నూర్‌కు చెందిన హోలంబే అవినాష్(23), గిత్తె విబాష్(విబన్)(18), బజార్‌హత్నూర్‌కు చెందిన జాదవ్ ప్రదీప్(40), ఓ బాలుడు దొంగలుగా మారారు. వివిధ గ్రామాల్లో ఒంటరి మహిళలపై చైన్ స్నాచింగ్‌కు పాల్పడేవారు. ఈ క్రమంలో ఈ నెల 21న ఆదిలాబాద్ మీదుగా బేల వైపు బైక్‌పై వెళ్తుండగా, సిర్సన్న శివారులోని పొలంలో ఓ మహిళ ఒంటరిగా ఉన్నట్లు గమనించారు. అవినాష్ బైక్ వద్ద నిలబడి ఉండగా, విబాష్ మహిళ మెడలోని బంగారు గొలుసు లాక్కొని పారిపోయారు. 22న వారి గ్రామం నుంచి పల్సర్ బైక్‌పై బయల్దేరి మహారాష్ట్రలోని మహూర్ వెళ్తున్న క్రమంలో తాంసి మండలం హస్నాపూర్ శివారు పొల్ట్రీఫారమ్ సమీపంలో దేవరకొండ రాజమ్మ ఒంటరిగా ఉందని గమనించారు.

వివరాలు వెల్లడిస్తున్న డీఎస్పీ జీవన్‌రెడ్డి

ఆమెను బెదిరించి మెడలోని బంగారు గొలుసు లాక్కొని పారిపోయారు. బాధితుల ఫిర్యాదుల మేరకు ఎస్పీ గౌష్ ఆలం ఆదేశాల ప్రకారం పోలీసులు గాలిపు చర్యలు చేపట్టారు. కాగా రూరల్ సీఐ ఫణిధర్, ఎస్ఐ, సిబ్బందితో తాంసి పొన్నరి ప్రాంతంలో వాహనాలు తనిఖీ చేస్తుండగా, ఈ ముగ్గురు పట్టుబడ్డారు. దొంగతనం చేసిన బంగారాన్ని జాదవ్ ప్రదీప్‌కు రూ.5.500 అమ్మేవారని తెలిపారు. వారిని అరెస్టు చేసి, రిమాండ్‌కు తరలించినట్లు చెప్పారు. వీరి నుంచి పల్సర్ బైక్, దొంగలించిన బంగారం, రూ.5,500 స్వాధీనం చేసుకున్నట్లు వివరించారు. ఈ సమావేశంలో రూరల్ సీఐ ఫణిధర్, సీసీఎస్ సీఐ చంద్రశేఖర్, జైనథ్ సీఐ సాయినాథ్, ఎస్ఐలు శివరాం, రాధిక, ముజాహిద్, హెడ్ కానిస్టేబుల్ రమేశ్, పీసీ శివాజీ ఉన్నారు.

ఆర్టీసీ సేవలు సద్వినియోగం చేసుకోవాలి

ఎదులాపురం, జూన్ 27 : ఆర్టీసీ ద్వారా అందిస్తున్న సేవలను ప్రయాణికులు సద్వినియోగం చేసుకుంటూ సురక్షిత ప్రయాణానిక ప్రాధాన్యమివ్వాలని ఆదిలాబాద్ ఆర్ఎం సోలోమాన్ అన్నారు. ఆర్టీసీ సేవలతో పాటు గమ్యం యాప్ పనితీరుపై గురువారం బస్టాండ్ ఆవరణంలో ప్రయాణికులకు తెలంగాణ సాంస్కృతిక సారధి కళాకారులు పాటల రూపంలో అవగాహన కల్పించారు. యాప్ ద్వారా బస్సుకు సంబంధించిన పూర్తి వివరాలను ఎప్పటికపుడు తెలుసుకోవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఆర్ఎం ప్రవీణ్, డీఎం కల్పన తదితరులు ఉన్నారు.

అవగాహన కల్పిస్తున్న ఆర్ఎం సోలోమాన్

నాణేల ప్రదర్శన

నాణేల గురించి వివరిస్తున్న రాజ్ కుమార్

బోథ్, జూన్ 27 : మండలంలోని సూర్యనగర్ ప్రాథమిక పాఠశాలలో గురువారం నాణేల ప్రదర్శన ఏర్పాటు చేశారు. 40 దేశాలకు సంబంధించిన నోట్లు, నాణేలను విద్యార్థులు చూసేందుకు అందుబాటులో ఉంచారు. ఈ సందర్భంగా అంతర్జాతీయ మానవ హక్కుల సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి రాజ్ కుమార్ మాట్లాడుతూ.. వివిధ సమయాల్లో మహనీయుల జయంతి, వర్ధంతి సమయాల్లో ప్రభుత్వాలు నాణేలను విడుదల చేశాయన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు అనురాధ, అంగన్‌వాడీ టీచర్ ఈశ్వరి పాల్గొన్నారు.

రోడ్డు పనుల పరిశీలన

ముథోల్, జూన్, 27 : బాసర– భైంసా రోడ్డు పనులను ఈఈ రవీందర్ రెడ్డి గురువారం పరిశీలించారు. ముథోల్ పట్టణంలోని నయాబాది చౌరస్తాలో విగ్రహ స్థల మార్పుపై ఈ సందర్భంగా పెద్దలతో చర్చించారు. అనువైన స్థలాన్ని కేటాయిస్తామని వారికి వివరించారు. నాణ్యత పాటిస్తున్నట్లు వెల్లడించారు

రూ.2.10 లక్షల గుట్కా పట్టివేత

ఎదులాపురం, జూన్ 27 : వన్ టౌన్ పరిధి భుక్తాపూర్‌లోని కరణ్ ట్రేడర్స్‌లో గురువారం రూ.2.10 లక్షల విలువైన నిషేధిత గుట్కాను స్వాధీనం చేసుకున్నట్లు వన్ టౌన్ సీఐ సత్యనారాయణ తెలిపారు. గుట్కాను అస్లాం ట్రేడర్స్ నుంచి కొనుగోలు చేసి, విక్రయిస్తున్నట్లు ప్రాథమిక విచారణలో తెలిసిందని పేర్కొన్నారు. షేక్ అప్సర్, ఇష్తేఖాన్, షేక్ సల్మాన్‌పై ఎస్ఐ హబీబ్‌ఖాన్ కేసు నమోదు చేసినట్లు తెలిపారు.

జంతువులను అక్రమంగా రవాణా చేస్తే కఠిన చర్యలు

భైంసా, జూన్, 27: జంతువులను అక్రమంగా రవాణా చేస్తే కఠిన చర్యలు తప్పవని ఎఫ్ఆర్‌వో రాథోడ్ రమేశ్ అన్నారు. మండలంలోని దేగాం గ్రామంలో గురువారం ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ఏలూరుకు చెందిన దిలీప్ కుమార్ అక్రమంగా అడవి పందులను తరలిస్తుండగా, పట్టుకున్నామన్నారు. విచారించి, కోర్టులో హాజరుపర్చగా, న్యాయమూర్తి అతనికి 14 రోజుల రిమాండ్ విధించారని తెలిపారు. ఇందులో డీఆర్‌వో ఇర్ఫానొద్దీన్, ఫారెస్ట్ బీట్ ఆఫీసర్లు లెనిన్, హరిలత, సెక్షన్ అధికారి శ్రీనివాస్ ఉన్నారు.

ఆటపాటలతో విద్యాబుద్ధులు నేర్పాలి

జైనథ్, జూన్ 27 : అంగన్‌వాడీ కేంద్రంలో నూతన విద్యా విధానంతో ఆట, పాటల ద్వారా పిల్లలకు విద్యను అందించాలని ఐసీడీఎస్ సీడీపీవో నర్సమ్మ సూచించారు. పూర్వ ప్రాథమిక విద్యలో భాగంగా గురువారం జిల్లాకేంద్రంలో పలు అంశాలపై అంగన్‌వాడీ టీచర్లకు శిక్షణ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సూపర్‌వైజర్ శృతి, జైనథ్, భోరజ్ సెక్టార్ పరిధిలోని అంగన్‌వాడీ టీచర్లు పాల్గొన్నారు.

అంబేద్కర్ విగ్రహ కమిటీ

ముథోల్, జూన్, 27 : ముథోల్ మండల అంబేద్కర్ విగ్రహ కమిటీని గురువారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా ధమ్మపాల్, ఉపాధ్యక్షుడిగా వాగ్మారే చంద్రకాంత్, జనరల్ సెక్రటరీగా చందనే గౌతమ్, జాయింట్ సెక్రటరీగా గంగాప్రసాద్, క్యాషియర్‌గా సోన్‌కాంబ్లే రాహుల్, జాయింట్ క్యాషియర్‌గా సునీల్ ఎనినకయ్యారు.

అన్ని విధాలా అండగా ఉంటా

భైంసా, జూన్, 27 : పద్మశాలీ సంఘం సభ్యులకు అన్ని విధాలా అండగా ఉంటానని ఎమ్మెల్యే రామారావ్ పటేల్ అన్నారు. మార్కండేయ ఆలయం కోసం దేవాదాయ శాఖ తరపున రూ.40 లక్షలు మంజూరు చేయించగా, ఆయనను తన నివాసంలో గురువారం పద్మశాలీ సంఘం సభ్యులు సత్కరించారు. ఈ కార్యక్రమంలో గౌరవ అధ్యక్షులు కాశీరాం, వెంకటేశ్, సాదుల కృష్ణదాస్, శివకుమార్, హన్మండ్లు, ధరంపురి, రాములు, సోమేశ్, మధు, దత్తు, సాయన్న, కోటేశ్వర్, రాందాస్, మోహన్, మురళి, గోపాల్, నారాయణ, నర్సయ్య, పోశెట్టి తదితరులు ఉన్నారు.

గర్భిణులకు పరీక్షలు

తాంసి(భీంపూర్), జూన్ 27 : భీంపూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని హెల్త్ వెల్నెస్ సెంటర్ గిర్గాంలో 31 మంది గర్భిణులకు గురువారం పరీక్షలు నిర్వహించారు. మందులను అందజేసి ఆరోగ్య సూచనలు చేశారు. కార్యక్రమంలో మండల ఆరోగ్య విస్తీర్ణాధికారి లింగంపల్లి జ్ఞానేశ్వర్, పర్యవేక్షకులు జీ మేఘన, ఎంఎల్‌హెచ్‌పీ జీ సంధ్యారాణి, ఆరోగ్య కార్యకర్త ఎన్ సరస్వతి, ఆశ కార్యకర్తలు సంగీత, శకుంతల, ఇందిరా పాల్గొన్నారు.

అప్రమత్తంగా ఉండాలి

నర్సాపూర్ (జీ), జూన్ 27 : విధుల నిర్వహణలో అప్రమత్తంగా ఉండాలని రూరల్ సీఐ శ్రీనివాస్ పేర్కొన్నారు. నర్సాపూర్ (జీ) పోలీస్ స్టేషన్‌ను గురువారం ఆయన సందర్శించి, రికార్డులను పరిశీలించారు. సిబ్బందికి పలు సూచనలు చేశారు. ఎస్ఐ హన్మాండ్లు, ఏఎస్ఐ మాన్‌సింగ్, సిబ్బంది వెంకటేశ్, మన్సూర్, వినోద్ పాల్గొన్నారు.

పంట వివరాల నమోదు

బోథ్, జూన్ 27 : మండలంలోని మర్లపెల్లి క్లస్టర్ పరిధి గ్రామాల్లో గురువారం పంట సాగు వివరాలను నమోదు చేశారు. ఏఈవో శ్యాం సుందర్ రెడ్డి పంట చేలల్లో తిరుగుతూ రైతులు సాగు చేస్తున్న పత్తి, సోయ, కంది తదితర పంట వివరాలను ఆన్‌లైన్‌లో నమోదు చేశారు.

గుండెపోటుతో యువకుడి మృతి

తాంసి(భీంపూర్), జూన్ 27 : కరంజి(టీ) గ్రామానికి చెందిన కర్నేవార్ నితిన్ (25) గురువారం గుండెపోటుతో మృతి చెందాడు. ఇంటికి వచ్చిన తన అక్కయ్యను అత్తగారింటికి పంపించే క్రమంలో ధాన్యం మూట బస్సులోపెడుతూ కుప్పకూలిపోయాడు. రిమ్స్‌కు తరలించగా, అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు తెలిపారు.

ఇద్దరికి గాయాలు

ఎదులాపురం, జూన్ 27 : మావల పోలీస్ స్టేషన్ పరిధిలోని 44వ జాతీయ రహదారిపై గురువారం ఉదయం కారు బోల్తా పడగా, ఎండీ అర్బాత్, ఉస్మాన్ గాయపడ్డారు. మావల–ఆదిలాబాద్ వైపునకు వెళ్తున్న క్రమంలో అదుపు తప్పి రోడ్డు కిందికి దూసుకుపోయి బోల్తా పడిండి. క్షతగాత్రులను 108లో రిమ్స్‌కు తరలించారు.

లక్ష్యానికి మించి మొక్కలు నాటాలి

కుంటాల, జూన్, 27 : ఈ వర్షాకాలంలో లక్ష్యానికి మించిన మొక్కలు నాటాలని ఎంపీడీవో ఎంఏ అబ్దుల్ రహీం సిబ్బందికి సూచించారు. ఎంపీడీవో కార్యాలయంలో గురువారం జరిగిన సమీక్ష సమావేశంలో మాట్లాడుతూ.. పారిశుధ్యంపై ప్రత్యేక దృష్టిపెట్టాలన్నారు. సీజనల్ వ్యాధులు ప్రబలకుండా గ్రామాల్లో పారిశుధ్య కార్యక్రమాలు పకడ్బందీగా చేపట్టాలని తెలిపారు. ఏపీవో నవీన్, కార్యదర్శులు, ఈజీఎస్ సిబ్బంది ఉన్నారు.

కొత్త చట్టాలపై అవగాహన

కుంటాల, జూన్ 27 : కొత్త చట్టాలపై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని భైంసా రూరల్ సీఐ నైలు అన్నారు. కుంటాల పోలీస్‌స్టేషన్‌ను గురువారం తనిఖీ చేసి, సిబ్బందికి కొత్త చట్టాలపై అవగాహన కల్పించారు. సమావేశంలో ఎస్ఐ వీ రజనీకాంత్, ఏఎస్ఐలు దేవరావ్, రాందాస్ తదితరులు ఉన్నారు.

నేడు రైతు బజార్ మూసివేత

ఎదులాపురం, జూన్ 27 : ఆదిలాబాద్ పట్టణంలోని రైతు బజార్ శుక్రవారం మూసివేస్తున్నట్లు జిల్లా మార్కెటింగ్ అధికారి శ్రీనివాస్ గురువార ఒక ప్రకటనలో తెలిపారు. రైతు బజార్‌లో శుక్రవారం పారిశుధ్య పనులు నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. ప్రజలు ఈ విషయాన్ని గమనించాలని సూచించారు.

ఉపాధ్యాయులకు సన్మానం

బోథ్, జూన్ 27 : సోనాల జడ్పీఎస్ఎస్ పాఠశాలకు ఉద్యోగోన్నతిపై వచ్చిన 14 మంది ఉపాధ్యాయులను గురువారం మాజీ సర్పంచ్ చెట్లపల్లి సదానందం సన్మానించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు దేశ్‌ముఖ సచిన్, ఉపాధ్యాయులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

విద్యుత్ షాక్‌తో బర్రె మృతి

లక్ష్మణచాంద, జూన్ 27 : మండలంలోని మునిపెల్లిలో రాపెల్లి నర్సింలుకు చెందిన బర్రె విద్యుత్ షాక్‌తో మృతి చెందింది. చామన్‌పెల్లి సమీపంలోని వాగు ఒడ్డున గురువారం మేతకు వెళ్లగా, ట్రాన్స్‌ఫార్మర్ పక్కన తీగలు తగిలి షాక్‌కు గురైంది. బర్రె విలువ రూ.50 వేలు ఉంటుందని, ప్రభుత్వం ఆదుకోవాలని బాధిత రైతు కోరాడు.

భీమేశ్‌కు యువ పురస్కారం

భీమేశ్

నిర్మల్ చైన్‌గేట్, జూన్ 27 : తెలంగాణ సారస్వత పరిషత్ యేటా అందజేస్తున్న పురస్కారాల్లో నిర్మల్ జిల్లా అనంతపేటకు చెందిన పోలీస్ భీమేశ్ ఈ సంవత్సర యువ పుస్కారానికి ఎంపిక య్యారు. ఈ పురస్కారాన్ని సారస్వత పరిషత్ అధ్యక్ష, కార్యదర్శులు ఎల్లూరి శివారెడ్డి, జున్న చెన్నయ్య అధికారికంగా ప్రకటించారు. 'స్వేచ్ఛకు సంకెళ్లు' అనే మొదటి పుస్తకానికి యువపురస్కారం లభించింది. ఈ పుస్తకాన్ని తెలంగాణ మాజీ గవర్నర్ తమిళిసై సౌందర్‌రాజన్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా పురస్కారానికి ఎంపిక కావడంపై ప్రముఖ కవులు అభినందించారు.

ఉత్తమ సేవలకు అవార్డు ప్రదానం

బోథ్, జూన్ 27 : బాబెర గ్రామానికి చెందిన ఆత్రం సుశీల ఉత్తమ సేవలకు గాను అవార్డు అందుకున్నారు. హైదరాబాద్‌లోని రవీంద్ర భారతిలో బుధవారం మక్స్ గ్లోబల్ ఫౌండేషన్, గ్లోబల్ అవార్డ్స్ సెలబ్రేషన్–2024 అవార్డుల ప్రధానోత్సవ కార్యక్రమం నిర్వహించారు. సుశీలకు అవార్డు అందజేశారు.

డ్రగ్స్ నిర్మూలనపై అవగాహన

దిలావర్‌పూర్, జూన్ 27 : మాదక ద్రవ్యాల నిర్మూలన దినోత్సవం సందర్భంగా దిలావర్‌పూర్‌లోని నిర్మల్–భైంసా 61వ జాతీయ రహదారి పక్కన వాహదారులు, గ్రామసుతలకు ఎస్ఐ రాజేశ్వర్‌గౌడ్ అవగాహన సదస్సు నిర్వహించారు. వ్యసనాలకు దూరంగా ఉండాలని, లేకపోతే బంగారు భవిష్యత్ ప్రశ్నార్థకమవుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది, వివిధ గ్రామాల యువకులు పాల్గొన్నారు.

ఇచ్చోడలో వైద్యశిబిరం

ఇచ్చోడ, జూన్ 27 : వర్షాకాలం నేపథ్యంలో సీజనల్ వ్యాధులు రాకుండా జాగ్రత్తలు పాటించాలని డాక్టర్ సాగర్ సూచించారు. స్థానిక సుభాష్‌నగర్‌లో గురువారం వైద్య శిబిరం నిర్వహించారు. బీపీ, డయాబెటిక్ బాధితులకు పరీక్షలు చేసి, మందులు పంపిణీ చేశారు. హెల్త్ అసిస్టెంట్ రాథోడ్ కైలాష్, ఏఎన్ఎం విజయ, ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

పిల్లల ఆరోగ్యంపై జాగ్రత్తలు తప్పనిసరి

దస్తురాబాద్, జూన్ 27 : పిల్లల ఆరోగ్యంపై తల్లిదండ్రులు తప్పనిసరిగా జాగ్రత్తలు తీసుకోవాలని డాక్టర్ నాగరాజు సూచించారు. మండల కేంద్రంలోని కేజీబీవీ, ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో గురువారం విద్యార్థులకు నులిపురుగుల మాత్రలను పంపిణీ చేశారు. నులిపురుగుల మాత్రల పంపిణీ 98 శాతం పూర్తయ్యిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎం గంగాధర్, ఎస్‌వో వీణ, హెచ్ఈవో వేణుగోపాల్, వైద్య సిబ్బంది, ఏఎన్ఎం రాజేశ్వరి, ఉపాధ్యాయులు, ఆశ కార్యకర్తలు సుజాత, గోదావరి, విద్యార్థులు పాల్గొన్నారు.

జైనథ్(బేల), జూన్ 27 : ప్రభుత్వం అందిస్తున్న నులిపురుగుల నివారణ మాత్రలను సద్వినియోగం చేసుకోవాలని బేల మండల వైద్యాధికారి వంశీకృష్ణ అన్నారు. బేల గిరిజన ఆశ్రమ పాఠశాలలో గురువారం నులిపురుగుల నివారణ మాత్రలను అందించారు. ఈ కార్యక్రమంలో ఆశ్రమ పాఠశాల ప్రధానోపాధ్యాయులు జ్యోతిరాం, సిబ్బంది పాల్గొన్నారు.

తాంసి(భీంపూర్), జూన్ 27 : భీంపూర్ పీహెచ్‌సీ పరిధి అంగన్‌వాడీ కేంద్రాలు, పాఠశాలల్లో పిల్లలకు వైద్యాధికారి నిఖిల్ రాజ్ మాత్రలు అందజేశారు. ఆరోగ్య విస్తీర్ణాధికారి లింగంపల్లి జ్ఞానేశ్వర్, పర్యవేక్షకులు బీ గంగాధర్, ఎంఎల్‌హెచ్‌పీలు సాహితి, మాయావతి, సంధ్యారాణి, ఆరోగ్య కార్యకర్తలు సరస్వతి, లచ్చుబాయి, జానాబాయి, సఫీజ, భాగ్యవతి, గోదావరి, విజయలక్ష్మి, సుజాత, ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

పనులు వేగవంతం చేయాలి

ముథోల్, జూన్, 27 : ముథోల్‌లో నూతనంగా నిర్మిస్తున్న దవాఖాన పనులను వేగవంతం చేయాలని బీజేపీ మండలాధ్యక్షుడు పోతన్న, సతీశ్ రెడ్డి అన్నారు. అసంపూర్తిగా ఉన్న ఆసుపత్రిని గురువారం ఆయన పరిశీలించారు. నిర్మాణం బేస్‌మెంట్‌కే పరిమితం కావడంతో పేదలకు వైద్యం అందడం లేదన్నారు. అలాగే 30 పడకల దవాఖానను వంద పడకలకు అప్‌గ్రేడ్ చేయడంతో పాటు, పూర్తిస్థాయి సిబ్బందిని నియమించాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో నాయకులు సంతోష్, సప్పటోల్ల పోతన్నతో పాటు తదితరులు ఉన్నారు.

నీట్ పరీక్షను రద్దు చేయాలి

ఎదులాపురం, జూన్ 27 : కేంద్ర ప్రభుత్వం నీట్ పరీక్షలను రద్దు చేయాలని ఢిల్లీలోనిజంతర్ మంతర్ వద్ద గురువారం యువజన కాంగ్రెస్ ఆధ్వర్యంలో ధర్నా చేపట్టారు. యువజన కాంగ్రెస్ జాతీయ అధ్యక్షుడు బీవీ శ్రీనివాస్ ఆధ్వర్యంలో చేపట్టిన కార్యక్రమంలో తెలంగాణ యువజన కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షుడు శివసేన రెడ్డి, తెలంగాణ ఎంపీలు చామల కిరణ్‌కుమార్ రెడ్డి, రఘువీరారెడ్డి, గడ్డం వంశీ తదితరలు ధర్నాలో పాల్గొన్నారు. పార్లమెంట్ ముట్టడి చేపట్టి కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న వైఖరిని ఎండగట్టారు. ఈ ధర్నాలో యువజన కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు సాయిచరణ్‌గౌడ్,యువజన కాంగ్రెస్ అసెంబ్లీ ప్రధాన కార్యదర్శి సామ రూపేశ్ రెడ్డి, బోథ్ నియోజకవర్గ యువజన అధ్యక్షుడు పోతారెడ్డి, యువజన కాంగ్రెస్ ఆసిఫాబాద్ జిల్లా అధ్యక్షుడు శ్యామ్, నైతం ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

జయప్రదం చేయండి

ఎదులాపురం, జూన్ 27 : వచ్చే నెల 7వ తేదీన వరంగల్ జిల్లా కేంద్రలో నిర్వహించే మాదిగల ఆత్మగౌరవ కవాతును జయప్రదం చేయాలని ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షుడు ఆరెల్లి మల్లేశ్ పేర్కొన్నారు. పట్టణంలోని ప్రెస్‌క్లబ్‌లో గురువారం ఎంఎస్పీ సీనియర్ నాయకుడు కూడల స్వామితో కలిసి ఆయన మాట్లాడారు. ఎమ్మార్పీఎస్ దండోరా ఉద్యమం ఆవిర్భవించి 7వ తేదీకి 30 ఏండ్లు పూర్తవుతుందన్నారు. ఎంఎస్పీ సీనియర్ నాయకులు కాంబ్లే బాలాజీ, దాసరి రాంప్రసాద్, కారం రవి, అన్నెపగ అశోక్, రేంజర్ల రాజు, పరుశురాం, మోరే దీపక్, సూర్యవంశిసాంబ తదితరులు ఉన్నారు.

అందుబాటులో ఉండాలి

జైనథ్, జూన్ 27 : సీజనల్ వ్యాధులు సోకకుండా అన్ని గ్రామాల్లో ప్రభుత్వ వైద్య సిబ్బంది అందుబాటులో ఉండాలని ఎంపీడీవో రవీంద్రనాథ్, వైద్యాధికారి నయనత అన్నారు. మండలకేంద్రంలో రైతువేదికలో గురువారం మండలస్థాయి అధికారులు, కార్యదర్శులు, వైద్య సిబ్బందితో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపీఈవో సోమదిలీప్, గిమ్మ పీహెచ్‌సీ డాక్టర్ సుచల, హెల్త్ సూపర్‌వైజర్లు డీ వేణుగోపాల స్వామి, జావిద్ అహ్మద్, కార్యదర్శులు, ఏఎన్ఎంలు, ఆశ కార్యకర్తలు వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

తలమడుగు, జూన్ 27 : తలమడుగులో కార్యదర్శులు, ఈజీఎస్ సిబ్బంది, ఏపీఎం, సీసీలతో మండల ప్రత్యేకాధికారి శ్రీనివాస్ సమీక్షా సమావేశం నిర్వహించారు. అభివృద్ధి కార్యక్రమాలు, హరితహారం గుంతలు, మిషన్ భగీరథ ఇంటింటి సర్వే, సీజనల్ వ్యాధులు, పారిశుధ్యం, ఈజీఎస్ పనులపై చర్చించారు. ఎంపీడీవో, ఎంపీవో, ఏపీఎం పాల్గొన్నారు.

దస్తురాబాద్, జూన్ 27 : మండలంలోని అన్ని గ్రామ పంచాయతీ కార్యాలయాల్లో అంగన్‌వాడీ టీచర్లు, వైద్య సిబ్బంది, ఆశ కార్యకర్తలతో ఎంపీవో అనిల్ కుమార్ అవగాహన కార్యక్రమం నిర్వహించారు. కార్యదర్శులు, ఏఎన్ఎం జ్యోతి, అంగన్‌వాడీ టీచర్లు, ఆశ కార్యకర్తలు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.